# కొంటె కథ



# మాయ

ప్రసాద్ వర్మ

రామ్మూర్తి ఇంట్లోకి రాగానే సీత అందరి మొగుళ్లకూ కడుపు తెచ్చుకున్న పెళ్ళాలు ఎలా సిగ్గుపడ్తూ, అభినయిస్తూ చెప్తారో అట్లాగే చెప్పింది తనకు కడుపు వచ్చినట్లుగా. రామ్మూర్తి ఒక్కసారిగా పాలిపొయ్యాడు. అతనెప్పుడూ పాలిపోయే వుంటాడు. కాబట్టి ఈ తేడాను కనిపెట్టలేక పోయింది సీత. ముభావంగా ఉండేటప్పటికీ చిన్నబుచ్చుకొని 'నా కడుపు మీకిష్టం లేదా!' అని అడిగింది. 'అబ్బే.. అబ్బే! అదేం లేదు..' అని నవ్వు అరువుకు తెచ్చుకొని 'బాగుంది.. బాగుంది..' అని అన్నాడు. సీత భారంగా అడుగు వేసుకుంటూ గొప్ప ఫీలింగ్ తో లోపలకు నడిచింది.

రామ్మూర్తి ఓ ఆఫీసులో హెడ్ గుమస్తా. అతనికి సీత రెండో పెళ్లాం. మొదటి పెళ్లాం గీత చచ్చిపోయింది. ఇద్దరు పిల్లలు పుట్టాక— ఉరేసుకొని చచ్చిపోయింది. అయితే అది మామూలుచావని— స్టౌవ్ అంటుకొని చచ్చిపోయిందని నమ్మించారు అందర్నీ. కానీ అసలు రహస్యం రామ్మూర్తికి తెలును. ఇలాగే అప్పుడూ గీత తనకు కడుపొచ్చిందని చెప్పింది మొదటిసారి. రామ్మూర్తి గీతను కొట్టాడు ఆరోజు. తర్వాత మొదటి బిడ్డను కన్నది. రోజూ గీతను కొడ్తూనే ఉన్నాడు రామ్మూర్తి. పుట్టిన బిడ్డనూ కొడ్తూనే ఉన్నాడు. సరే, రెండోసారి చెప్పింది తనకు 'మళ్లా కడుపని'. ఈసారి చచ్చి కొట్టుడు కొట్టాడు గీత ఎదురు తిరిగింది. అంతే— నప్పున జావగారి పోయి ఏడవటం మొదలు పెట్టాడు. గీత రెండోసారి బిడ్డను కన్నాక— రోజూ ఇంట్లోకి వచ్చి భోరున ఏడుస్తున్న భర్తను— కారణమేమిటని అడిగింది. "గీతా! నన్ను క్షమించు. నా వీర్యకణాల్లో బిడ్డల్ని పుట్టించే కణాలు అసలు లేవు. మేం కాలేజీ ఫైనలియర్లో సరదాగా పెండ్సం దరం— బ్లడ్ గ్రూపులు, ఈ టెస్టులూ వేయించుకున్నాం. అందులో తేలింది. అది తప్పేమోనని— ప్రతి ఆరునెల్లకూ టెస్టు వేయించుకుంటూనే ఉన్నాను. కానీ... అదే ఫలితం! అందుకే... అందుకే ...నీకు కడుపు అంటే కొట్టాను..!'' అని భోరున ఏడ్చాడు. అప్పుడు గీత మొహం నిజంగానే పాలిపోయింది. ఆరోజు రాత్రే ఆమె చచ్చిపోయింది. ఉరేసుకొని. ఇంకెన్ని ప్రశ్నలకు అతనికి సమాధానాలు చెప్పాలో అని. ఈ విషయాలేం తెలియని సీత ఆనందంగానే ఉన్నది.

ఓ రోజు రాత్రి భర్తను అడిగింది 'ఎందుకంత డల్ ఉన్నారు.. అని.

'ఏం లేదు'

'మీ మొదటి భార్య బిడ్డల్ని బాగానే చూస్తున్నానుగా..'

'అవును..'

'నా బిడ్డ పుడ్తే చూడననా?'

'లేదు...'

'మిమ్మల్ని అలక్ష్యం చేస్తానా

'లేదు...'

'మరెందుకు అంత కొంప మునిగిపోయేట్లు డల్ గా ఉంటున్నారు..'

'నేను రెండో తప్పు చేశాను గీతా..'

'మొదటి తప్పేమిటి..'

'గీతను పెళ్లిచేసుకోవడం..'

'అందులో తప్పేముంది. పా ం! ఆవిడ ఆయుష అయిపోయిం ది. వెళ్లిపోయింది' అని

'మరి రెండో తప్పు..' అడిగి ది

'నిన్ను పెళ్లిచేసుకోవటం..'

'నేనంత భారంగా ఉన్నానా ప కు!'

'లేదు..'

'మరి..'

"నువ్వింక ఎన్ని తప్పులు చేస్ వో తెలియక.. అని మనస్సులో అనుకొని.. 'నీకింత చిన్న వయస్సు లో ఈ గర్భమేమిటే! అనే దిగు గీతా!' అన్నాడు.

సీత నవ్వి 'మా అమ్మమ్మ ఆరో సంవత్సరంలోనే పెళ్లయిం పదకొండో ఏడు వచ్చేసరికి బిడ్డను గూడా కన్నది తెల్సా!' ది.

అప్పుడు మీ తాతయ్య వ న్ను ఎంత? అని అడగబోయి వా క కరుచుకున్నాడు.

నిజానికి సీత తాతయ్య వం న్ను అతని పెళ్లినాటికే అరవై! (ఓ డర్టీ జోక్ చదివిన తర్వాత)